CAREERINDIA

# MODEL QUESTION PAPER – I

## SUBJECT :- II PUC TELUGU – (05)

**TIME : 3 Hr.15 Min** **MAX MARKS : 80**

**I. (a) క్రింది వానికి సరైన సమాధానాలు రాయండి.** **10 × 1 = 10**

1. అల్లసాని పెద్దన కాలము ............ శతాబ్దము

(ఎ) 10వ (బి) 13వ (సి) 16వ (డి) 20వ

2. రఘూద్వహుడు ఎవరు ............

(ఎ) రాముడు (బి) కృష్ణుడు (సి) భీముడు (డి) లక్ష్మణుడు

3. 'నందనులు' అనగా ............

(ఎ) కుమారులు (బి) జంతువులు (సి) ముసలివాళ్ళు (డి) ఏదీకాదు

4. దిలీపుని భార్య ............

(ఎ) పద్మావతి (బి) కళావతి (సి) హరిణి (డి) సుదక్షిణాదేవి

5. ప్రకృతి ఆరాధనగా చెప్పబడే పండుగ ............

(ఎ) దీపావళి (బి) సంక్రాంతి (సి) ఉగాది (డి) దసరా

6. శిశుపాలుని ఓదార్చిన దెవరు ............

(ఎ) ఉత్తరుడు (బి) జరాసంధుడు (సి) భీముడు (డి) శ్రీనాథుడు

7. అమృత ఫలమేది ............

(ఎ) హృదయము (బి) ఘృతం (సి) సుధ (డి) సౌందర్యము

8. పద్మావతి తల్లి ............

(ఎ) భూదేవి (బి) ధరణి (సి) ఉర్వి (డి) పృథివి

9. "ఉడుపి" ఏ జిల్లాలో నున్నది ............

(ఎ) చిక్కమగళూరు (బి) బిజాపూర (సి) బళ్ళారి (డి) కార్వార్

www.careerindia.com

10. రామన్ ఎప్పుడు ఎక్కడ పుట్టాడు ............

(ఎ) తిరుచునపల్లిలో 1888-11-7

(బి) తమిళునాడులో 1888-12-13

(సి) 1980-1-20 కంచిలో

(డి) 1999-2-19

**(b) ఈ క్రింది ఖాళీలను పూరించండి** **5 × 1 = 5**

11. తిక్కన బిరుదులు ............

12. శకుంతల భర్త పేరు ............

13. డబ్బున్న వారికి ఎండాకాలం ............ ఉంటుంది?

14. కనకదాసు జన్మస్థలము ............

15. మూడు చేపల పేర్లు ............

**II. క్రింది వానికి వ్యతిరేక పదములను జతపరచండి.** **5 × 1 = 5**

16. సుఖం [ ] అవివేకం

17. సహజం [ ] సంతోషం

18. మంచి [ ] దుఖం

19. చింత [ ] చెడు

20. వివేకం [ ] అసహజం

**III. క్రింది వానిలో రెండింటికి సమాసం విగ్రహ వాక్యం రాయండి.**

**2 × 1 = 2**

21. శకుంతలాదుష్యంతులు

22. నవదాన్యములు

23. భీమగర్జన

24. గోదనము

www.careerindia.com

CAREERINDIA

**IV. క్రింది వానిలో రెండింటని విడదీసి సంధి పేరు సూత్రము రాయండి.**
**2 × 2 = 4**

25. మాసాంతరము

26. కౌరవేంద్ర

27. అత్యద్భుతము

28. హిమవన్నగము

**V. క్రింది వానిలో రెండింటికి సామెతలను రాయండి.** **2 × 2 = 4**

29. రాజులసొమ్ము రాళ్ళపాలు.

30. కోటి విద్యలు కూటి కొరకె.

31. పిట్టకొంచెం కూత ఘనం.

32. కలిమికి పొంగరాదు లేమికి కుంగరాదు.

**VI. క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.**

**2 × 3 = 6**

33. అన్నపూర్ణకు నుద్దియౌ నతని గృహిణి.

34. ఎచట నేర్చితివో కదా ఇట్టి విద్య!

35. విజయం కరతలామలకం చేస్తుంది.

36. ఆహార సమస్యను నాటకాలయ్యా పరిష్కారం చేసేది.

**VII. క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగము లేకుండా రాయండి.**
**1 × 3 = 3**

37. ఓ చతురాస్య వంశ ........................... పూర్వదిశాచలంబుగన్

38. కటకట లక్ష్మణా! .................................... నున్నదాననో?

www.careerindia.com

CAREERINDIA

**VIII. క్రింది పద్యాలలో ఒకదానికి భావం రాయండి.** **1 × 3 = 3**

39. శరణము సొచ్చినం దగ బ్రసన్నత గైకొని రక్షణంబు సా
దరముగ జేయు టత్యధిక ధర్మముగా బుధకోటి సెప్పు నీ
వరసి మహార్తు వీని శరణాగతు నోపినభంగి నాపదం
బొరయకయుండఁ జేయుము ప్రభూతపు సీతున గొంకువోయెడున్

40. భావోత్పన్న సమానరూపులను నా బంగారపుం గొండలన్
హేవాకాబ్దులఁ బొట్టఁబెట్టికొని నన్నేడ్పించుచన్నా విటుల్
నీ వాల్లభ్యము భూప్రజాళికి సుఖానీకంబుఁ జేకూర్పనా?
జీవోపద్రవకారి సంగరములన్ సష్టించి చంపింపనా?

**IX. క్రింది వానిలో మూడింటికి సమాధానాలు రాయండి.** **3 × 4 = 12**

41. పావురాల అన్యోన్యతను గూర్చి తెలపండి?
42. కణ్వముని శకుంతలకు చేసిన హితబోధలేవి?
43. ఎఱుకత వేషాన్ని వర్ణించండి?
44. పిల్లి చెప్పిన నీతి వాక్యము లేవి?
45. మైసూరులో చూడదగిన స్థలా లేవి?

**X. క్రింది పద్య పాదమునకు గణవిభజన చేసియతిని గుర్తించి ఏ పద్యపాదమో తెల్పండి.** **1 × 3 = 3**

46. కలకనొందకు మీధవు డలిగినపుడు

**XI. క్రింది వానిలోని అలంకారన్ని వివరించండి.** **1 × 3 = 3**

47. ధేనువు బాయజాలని వత్సంబును బోలి.

**XII. దీనిని సంక్షిప్తీకరించండి.** **1 × 5 = 5**

48. కళ తత్త్వశాస్త్రముకాదు. కళ చరిత్రకాదు. కళ భౌతిక శాస్త్రముకాదు. గాలిలో మేడలు కట్టుట కళకాదు. భౌతిక శాస్త్ర తత్త్వశాస్త్రములవలె యుక్తి వాదము పై ఆధారపడకున్నను, చరిత్రవలె గత కాలమున జరిగిన సంగతులను గ్రహించునది కాకపోయినను కళయందు కూడా ప్రత్యేకమగు క్రమము

www.careerindia.com

విలక్షణమగు సత్యము గోచరించుచుండును అస్పష్టమై క్రమబద్ధము కాక చెల్లాచెదరైయున్న మనోవికారములకు విశిష్టము క్రమలబ్ధమునకు స్వరూపము నొసంగుటయే కళయొక్క ప్రత్యేకత కళ ఆకాశహర్మ్యలను నిర్మించునదిగాక ప్రతిభావంతమగు సృష్టిని గావించునదియని మనము గ్రహింపవలెను.

**XIII. దీనిని తెలుగునకు అనువదించండి.** **1 × 5 = 5**

49. Speak kind and sweet words. Have sat sang of mahatmas. Eat moderately Take care of Your health. Cultivate follow feeling and universal brotherhood. Be on the alert. Speak Little.

**XIV. క్రింది వానిలో ఒకదానిని గూర్చి రాయండి.** **1 × 5 = 5**

50. 'ఎవరు దొంగ' నాటికలో సబ్ ఇన్‌స్పెక్టర్ పాత్ర గురించి రాయండి.

51. మునసబు చేసిన ఫిర్యాదులను గురించి రాయండి?

**XV. క్రింది వానిలో ఒకదానిని గూర్చి వ్యాసము రాయండి.** **1 × 5 = 5**

52. విద్యార్థులకు రాజకీయాలు అవసరమా?

53. పౌరహక్కులు – బాధ్యతలు.

▪▪▪▪▪▪

www.careerindia.com